కర్నూలు | నంద్యాల వార్త

23 అక్టోబర్ , 2023 సోమవారం పేజీలు 4

రూ.73.33 లక్షల వ్యయంతో మూడు సిసి రోడ్లు

- రాష్ట్రంలో అభివృద్ధి అంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే
- తెదేపా నాయకులకు అభివృద్ధి ఇది కాదా.. : ఎమ్మెల్యే, ఎంపీ

నంద్యాల క్రైం, అక్టోబరు 22, ప్రభాతవార్త: రూ.73.33 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు సిసిరోడ్లను ఆదివారం ఎమ్మెలే్య, ఎంపీ, ఎమ్మెల్సీ ఇసాక్ బాషతో కలిసి ఎన్‌జిఓ కాలనీలో రోడ్లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ దేశం సులోచన, వైసీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి అధ్వర్యంలో పనులు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మరింత అభివృద్ధి చేసేందుకు ఎన్‌జిఓ కాలనీపై ప్రతే్యక దృష్టిసారించామని తెలిపారు. అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుండి నిధుల మంజూరుకు చర్యలు చేపడతామని తెలిపారు.రాష్ట్రంలో అభివృద్ధి అంటే జగన్‌మోహన్‌రెడ్డి అని నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. తెదేపా నాయకులు కళ్లుండి కబోదిలా వ్యవహరిస్తున్నారని అభివృద్ధి అంటే ఇదికాదా అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, శ్రీరాములు, కౌన్సిలర్లు ఉన్నారు.

విజయదశమి పండుగ.. శుభాకాంక్షలు

: జిల్లా మంత్రులు, జిల్లా అధికారులు

కర్నూలు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబం పై ఉండాలని, ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించాలని వారు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ విజయ దశమి పండుగను సుఖ సంతోషాలతో, ఆనందోత్సహాలతో జరుపుకోవాలని ఆకాక్షించారు.

వైసీపీ టికెట్లపై.. గందరగోళం..!

రాష్ట్రంలో ఎన్నికల సమయం సమిపిస్తున్న నేపథ్యంలో నేతలు టికెట్ల పై ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. వైసిపి పార్టీలో సిట్టింగ్ ఎంఎల్‌ఏలకు మళ్లీ అవకాశం కల్పిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పలు మారులు సమావేశాలలో చెప్పిన మాటలు అందరికి తెసిందే. అయితే రాజకీయ సమీకరణలు మారుతున్న నేపథ్యంలో మరికొందరు వైసిపి టికెట్‌పై ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో ముఖ్య నేతలు పోటా.. పోటీ.. పడుతున్నట్లు సమాచారం.

- నువ్వా నేనా అంటూ టికెట్ కోసం పోటిపడుతున్న ముఖ్య నేతలు
- అటవీశాఖ అధికారి ముమ్మరంగా ప్రయత్నాలు
- టికెట్ మాకే ఉదంటూ దీమ వ్యక్తం చేస్తున్న మరికొందరు నేతలు
- బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రయాణం శ్రీశైలం నియోజకవర్గం వైపా..?
- పార్టీ అదిష్టానం నిర్ణయిస్తే పోటీకి సిద్ధం అంటున్న నేతలు

ఆత్మకూరు ప్రభాతవార్త: పార్టీ ఆదిష్టానం నిర్ణయిస్తే పోటీకి నియోజకవర్గంలో ఎక్కడి నుంచి అయిన సిద్ధంగా ఉంటానని రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చెప్పడం అందరికి తెలిసిందే. ఈసారి ఎన్నికల్లో కర్నూలు, పాణ్యం నియోజకవర్గాలపై ప్రయత్నాలు కొనసాగించిన్నప్పటికి సీనియర్‌లను కాదని ఈ నాయకుడికి అవకాశం రాకపోవడంతో మరోసారి శ్రీశైలం నియోజకవర్గం గడ్డపై ఎంఎల్‌ఏ టికెట్ తెచ్చుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు ఆ పార్టీ నేతలు గుసగుసలాడడం కొనసాగుతుంది. మరోవైపు 2014 ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుడ్డా కుటుంబంలో మరోసారి అవకాశం ఇస్తానని ఆత్మకూరు పట్టణంలో వివరాలు 2లో

కొనసాగుతున్న ఓటింగ్ యంత్రాల చెకింగ్

: పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి. సృజన

కర్నూలు అక్టోబర్ 22 ప్రభాతవార్త : భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమంను 7 వ రోజు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి. సృజన, పరిశీలించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ లోని ఈ.వి.యమ్ గోడౌన్ లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి. సృజన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే మధుసూదన్ రావు, ఈవీఎంల నోడల్ అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

నందివాహనంపై దర్శనమిచ్చిన ఉత్సవమూర్తులు..!

: మహాగౌరి అలంకారంలో అమ్మవారు

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్22, ప్రభాతవార్త : శ్రీశైలక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న దసర మహోత్సవాల ఎడవరోజైన ఆదివారంనాడు ఉదయం అమ్మవారికి ప్రాతకాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, బ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారి పూజలు జరిపించబడ్డాయి. అదే విధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్రపారాయణలు జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీహోమం జరిపించబడ్డాయి. ఈక్రమంలోనే రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థానసేవ, నువాసినీపూజలు జరిగాయి.

కుమారి పూజ: దసరా మహోత్సవాలలో బాగంగా ప్రతిరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కుమారి పూజలో రెండు సంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరిగింది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం.

2లో

మహాగౌరి అలంకారంలో అమ్మవారు: ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా సాయంత్రం శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని మహాగౌరి స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది. నవదుర్గలలో ఎనిమిదవ రూపమైన ఈ మహాగౌరి. నవదర్గులలో మహాగౌరి రూపం అంత్యంత శాంతమూర్తిగా చెప్పబడుతోంది. ఈ దేవి తెల్లని వస్త్రాలను ధరించి, చతుర్భుజాలు కలిగి ఉంటుంది. కుడివైపు పై భుజంలో త్రిశూలాన్ని క్రింది భుజంలో అభయ హస్తాన్ని, ఎడమవైపు పై భుజంలో వరముద్రను, క్రింది భుజంలో ఢమరుకాన్ని కలిగి ఉంటుంది. మహాగౌరి తన పార్వతిరూపంలో పరమశివుని భర్తగా పోందేందుకు కఠోర తపస్సు చేయసాగింది. ఈ తపస్సు కారణంగా ఈమె శరీరమంతా నల్లబడింది. ఆ తపస్సుకు ప్రసన్నుడైన పరమశివుడు ఈమె శరీరంపై గంగజలాన్ని చిలకరించాడు. ఆదేవి తేజోవంతమైన గౌరవర్ణంతో అలరారింది. అందుకే ఈ దేవి మహాగౌరిగా పిలువబడింది. దసరా మహోత్సవాల ఎనిమిదవ రోజున...

శ్రీమఠంలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు..

- మంచాలమ్మకు ప్రత్యేక అభిషేకం
- పీఠాధిపతి ఆధ్వర్యంలో హోమాలు

మంత్రాలయం, అక్టోబర్ 22, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీ దుర్గాష్టమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం నుండే మంచాలమ్మ వారికి పీఠాధిపతి ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మంచాలమ్మకు సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా అభిషేకం చేశారు. అనంతరం విశేష పంచామృతాభిషేకం చేసి తరలివచ్చిన భక్తులను ఆశీర్వదించారు. శ్రీమఠంలో భక్తుల ఆధ్వర్యంలో దుర్గాహోమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏపినుండే కాక కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సా్వమివారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్‌ఓ వా్యసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రైతు గోడు పట్టించుకునేది.. ఎవరు..!

- వర్షాలు రాక ఎండుతున్న పంటలు
- విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తున్న అధికారులు
- సమయపాలన పాటించకుండ విద్యుత్ సరఫరా

2లో

ఆదోని రూరల్, అక్టోబరు 22, ప్రభాతవార్త : రైతన్న ఎన్నో ఆశలతో వర్షాన్ని నమ్ముకుని ఖరీఫ్ పంటలను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ముందస్తు వర్షాలు కురవడంతో రైతులు గంపెడు ఆశతో పంటలను సాగు చేశారు. అయితే ఆ తర్వాత సకాలంలో వర్షాలు రాకపోవడంతో అరకొర విత్తనాలు మొలకెత్తి మరికొన్ని విత్తనాలు మొలకెత్తకపోవడంతో రెండుసార్లు విత్తనాలను వేసి రైతన్నలు నష్టపోయారు. వర్షాధారంపై పంట సాగు చేసిన రైతుల పరిస్థితి ఇలా ఉండగా బోరు రైతుల పరిస్థితి మరోరకంగా ఉంది. బోరు తోటల రైతులకు సకాలంలో వర్షాలు రాకపోవడంతో ఒకవైపు పంటలు ఎండిపోతున్నాయి. మరోవైపు వర్షాలు అంతంత మాత్రమే రావడంతో ఉన్న బోరుబావుల్లో కూడా నీరు ఇంకిపోతున్నాయి. ఉన్న నీటినైనా సద్వినియోగం చేసుకుందామంటే విద్యుత్ అధికారులు కోతలు విధిస్తూ విద్యుత్ సరఫరా చేస్తున్నారని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్టోబరు నెలలో 9,10వ తేదీల్లో రోజుకు 5గంటల విద్యుత్ మాత్రం రోజుకు 4గంటల విద్యుత్ కోతలు విధించారు. మళ్లీ 21,22వ తేదీల్లో రోజుకు 7గంటల విద్యుత్ సరఫరా చేశారు. 2గంటలు కోతలు విధించారు. ఖరీఫ్‌లోనే విద్యుత్ అధికారులు కోతలు విధించి విద్యుత్ సరఫరా చేస్తుంటే ఇక ముందు ముందు ఏమాత్రం విద్యుత్ కోతలు విధిస్తారోనని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఆదోని నియోజకవర్గంలో పత్తి పంట గత ఏడాది 22130హెక్టార్లు సాగు చేయగా ఈ ఏడాది 19673, మిరప గత ఏడాది 2953 కాగా ప్రస్తుతం 7331, గత ఏడాది వేరుశనగ 2748 ప్రస్తుతం 1083 సాగు చేశారని, ఉల్లి గత ఏడాది 324 కాగా ఈ ఏడాది 561సాగు చేశారు. గత ఏడాది కంటే ఈ ఏడాది రైతులు అన్ని పంటల సాగులకంటే మిరప పంట సాగుపై ఎక్కువ మక్కువ చూపారు. గత ఏడాది 30270హెక్టార్లలో సాగు చేయగా ఈ ఏడాది 31505హెక్టార్లలో పంట సాగు చేశారు. వర్షాపాతం నమోదు విషయానికొస్తే గత మే నెలలో 46.7మి.మీ కాగా ఈ ఏడాది 48.7మి.మీలు నమోదు. గత జూన్ 109మి.మీలు కాగా 40.9మి.మీ, గత జూలైలో 86.3 కాగా ఈ ఏడాది 145.9, గత ఆగస్టులో 137మి.మీ కాగా 37.1మి.మీ ఈ ఏడాది, గత సెప్టెంబరులో 108.5 కాగా ఈ ఏడాది 149.9, గత అక్టోబరులో...

విజయదశమి శుభాకాంక్షలు

పైనపటారం.. లోన లొటారంలా.. వైకాపా ప్రభుత్వం..!

- జనసేన భాద్యుడు మల్లప్ప

అభివృద్ధిలో చిత్తశుద్ధి లేదు..ప్రజా శ్రేయస్సుపై ఆలోచనా..తపన లేదు.. 100మందిపై పన్నులు వేసి..30మందికి పంచి..70మందిని గాలికొదిలేయడం.. ఈ ప్రభుత్వం ఏర్పడ్డాకే ప్రతి ఇంట దీపం వెలిగిందని వైకాపా నేతలు చెబుతున్నారు.. అవును గాల్లో దీపం పెట్టి దీపం చక్కబెట్టడం కొరకు మా చేతులు కాల్చుకునేలా చేశారని ప్రజలు పేర్కొంటు న్నారు.. పైన పటారం..లోన లొటారంలా.. వైకాపా ప్రభుత్వం అనుసరిస్తుందని జనసేన భాద్యుడు మల్లప్ప పేర్కొన్నారు.

2లో

ఆదోని, అక్టోబరు 22, ప్రభాతవార్త ఆదివారం మంగళాంజనేయస్వామి సమావేశ మందిరంలో సుమారు 150కుటుంబాలకు పైగా ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్ మల్లప్ప ఆద్వర్యంలో జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మల్లప్ప మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సిద్దాంతాలు, సేవలు నచ్చి, మెచ్చి మహిళలు, సోదరులు, పెద్దలు జనసేనలోకి రాష్ట్రవ్యాప్తంగా వలసలు వస్తున్నారన్నారు. ఈ తరుణంలో 34ఏళ్లుగా అభివృద్ధి కుంటుపడి, అవినీతితో పేరుకుపోయి, దోపిడీలు, దౌర్జన్యాలతో ఓ వెలుగు వెలుగుతున్న రెండో ముంబాయి మన ఆదోని తలరాతను మార్చడానికి జనసేన తీర్థం పుచ్చుకోవడానికి వచ్చిన ప్రతిఒక్కరికి పాదాభివందనాలు తెలిపారు. నేడు జనసేనలోకి వచ్చిన జనసైనికులకు, వీరమహిళలకు ఈ వేదికలో ఒకటే చెబుతున్నా నాలుగున్నరేళ్ల వైకాపా పాలనను చూస్తున్నాము ఈ వేదిక ముగిసిన తర్వాత బయటకు వెళ్లిన మిమ్మల్ని మొదటగా బుజ్జగిస్తారు..వినకపోతే భయపెడతారు.. కుదరకపోతే దాడులు చేయడానికి సిద్ధపడతారు..బుజ్జగింపులకు లొంగకండి, భయానికి బెదరకండి, దాడులు చేయడానికి వచ్చే వారికి దడ పుట్టించండి మీ వెంట మేము ఉన్నాము..జనసేన పార్టీ ఉందన్నారు. 6నెలలు ఆగండి ఆదోనిలో, ఏపిలో జనసేన జెండా ఎగరేసి ఆదోని ఎందుకు అభివృద్ధి కాదో..చేసి చూపిద్దామని పిలుపునిచ్చారు. నేటి నుంచి గడప గడపకు వచ్చే నాయకులను పతకాల గురించి మా ఇంటి ముందు రోడ్డు వేశారా..డ్రైనేజీ సమస్య తీర్చారా.. తాగునీరు రోజుకోసారి కాకుండ వారం, పదిరోజులకోసారి ఎందుకు అందిస్తున్నారు..?

ప్రజల సుఖ సంతోషాలే ధ్యేయంగా జగనన్న పాలన..

– సచివాలయం ప్రారంభోత్సంలో ఎంఎల్ఎ..

దుద్ది(కోసిగి), అక్టోబరు 22, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని, సమస్యల సత్వర పరిష్కారం కోసమే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సచివాలయాలను నిర్మించడం జరుగుతోందని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తెలిపారు.. ఆదివారం మండల పరిధిలోని దుద్ది గ్రామంలో రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎవరి సిఫారసులు లేకుండానే నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పేదల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాడన్నారు. .ముఖ్యంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి గాంధీజీ కన్న కలలను సాకారం చేసాడన్నారు..దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని ఈ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లు గాంధీజీ అన్నారని గుర్తు చేసారు.. అందుకే గ్రామస్థాయిలోనే సమస్యలు పరిష్కరం కావాలనే ఉద్దేశ్యంతో పరిపాలన గ్రామంలోనే కొనసాగాలని సచివాలయాలను తీసుకొచ్చాడన్నారు.. ఎప్పటికప్పుడు ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడే సత్వరమే పరిష్కారం అయ్యేందుకు, గ్రామాల నుండి మండల కేంద్రాలకు ప్రజలు ప్రభుత్వ సేవల కోసం వ్యయప్రయాలు నుండి విముక్తి కలిగించేందుకు వారి చెంతకే పాలన ఉండాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధృఢ సంకల్పంతో ఈ సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ముఖ్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని సచివాలయల పరిధిలో ఏర్పాటు చేసి ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.. అయితే ఈ నిధులతో

గ్రామాల్లో అభివృద్ధి జరగదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా మరో రూ.20 లక్షలు మంజూరు చేసి సచివాలయానికి రూ.40 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.. సచివాలయల పరిధిలో వాలంటరీలను నియమించి ఇంటింటికి తిరిగి ప్రతి ఇంట్లో నెలకున్న సమస్యలను వాలంటీరీలు ద్వారా సచివాలయాల్లో పరిష్కారం అయ్యేందుకు ఈ సచివాలయాలు ఉపయోగపడుతున్నాయన్నారు..అంతేకాక సచివాలయంలో ప్రభుత్వ శాఖలకు సంబందించి అన్ని రంగాల సిబ్బందిని నియమించి వారితో పాలన కొనసాగించడం జరుగుతోందని వివరించారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ అశ్వత్థామ, ఇంజనీరు యుగంధర్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్న, అర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు, వైకాపా మండల అధ్యక్షులు బెట్టన్నగౌడ్, ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్‌పిటీ దళవాయి మంగమ్మ, దుద్ది నాయకులు నాగేష్, రామలింగప్ప, మండల నాయకులు జగదీష్‌స్వామి, దశరథరెడ్డి, మాణిక్య రాజు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు..

వైసిపి టికెట్లపై నియోజకవర్గంలో గందరగోళం

(తరువాయి) బహిరంగ సభలో మాటచెప్పిన ముఖ్యమంత్రి ఆశయం కోసం ఐదు సంవత్సరాలుగా పార్టీలో తనదైన శైలిలో రాజకీయాలు కొనసాగించిన వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో ప్రతిసారి కలసి అభినందనలు తెలియజేస్తూ పార్టీ కార్యక్రమాలను తనదైన శైలిలలో కొనసాగిస్తూ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచారు. మరోవైపు అటవీశాఖలో చిరుద్యోగిగా విధులు నిర్వహిస్తున్న శివనాగయ్య సెక్షన్ ఆఫిసర్ తనకు ఉన్న రాజకీయ పలుకుబడితో 2024 సంవత్సరంలో జరగబోయో ఎన్నికలకు ప్రముఖ వ్యాపార వేత్తలతో, అధికార పార్టీ మంత్రుల చేత టికెట్ కోసం ప్రయత్నాలు కొనసాగించడం నియోజకవర్గ ప్రజలకు అందరికి తెలిసిందేనని చెప్పవచ్చు. ప్రస్తుతం నియోజకవర్గంలో శాసనసభ్యులుగా ఉన్న ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి రాష్ట్ర ఎథిక్స్ కమిటి చైర్మన్‌గా బాధ్యతలు తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా విలువలు ఉన్న రాజకీయంను కొనసాగించే విదంగా తనదైన శైలిలలో రాజకీయాలు కొనసాగిస్తున్నారు. ఈసారి జరగబోయో ఎన్నికల్లో టికెట్ మళ్లీనాకే వస్తుందనే అవకాశం మెండుగా ఉన్నాయి. ఒకవేళ టికెట్ రాకపోతే నియోజకవర్గ యువనాయకుడు కార్తీక్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని పార్టీ ఆదిష్టానం దృష్టికి తీసుకెళ్లిన్నట్లు సమాచారం. వైసిపి టికెట్ కోసం ఎవరికి వారే నేతలు పాట్లు పడుతున్నప్పటికి నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న తోడుగా శ్రీశైలం గడ్డపై ఎంఎల్ఏ పీఠం ఎవరికి వరించునోనని నియోజకవర్గ ప్రజలు, రాజకీయ మేదావులు, విశ్లేషకులు ఎంతో మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

నందివాహనంపై దర్శనమిచ్చిన ఉత్సవమూర్తులు..!

(తరువాయి) ఈ దేవిని పూజిస్తారు.ఈ దేవిని పూజించడం వలన సకల పాపాలు నశిస్తాయని,కష్టాలు తోలగిపోతాయని చెప్పబడుతోంది.

నందివాహనంపై దర్శనమిచ్చిన ఉత్సవమూర్తులు:

ఈ ఉత్సవాలల్లో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా ఆదివారంనాడు నంది వాహనసేవ జరిపించబడింది.ఈ వాహనసేవలలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి నందివాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయ బడ్డాయి. అనంతరం నందివాహనాధీశులైన స్వామివారిని, అలంకీకృత కాత్యాయని అమ్మవారి ఉత్సవరులను ఆలయం వెలుపలకు తరలించి మేళతాళాలు, మంగళవాయిధ్యాలు, భజంత్రిలు,వివిధ జానపద కళారూపాలు ప్రదర్శన నడుమ క్షేత్ర ప్రధానవీదుల్లో ఊరేగించారు.ఆలయ గంగాధర మండపం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవంలో దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు దంపతులు,ట్రస్టుబోర్డు సభ్యులు, అర్చకస్వాములు, అదికారులు,భక్తులు శ్రీస్వామి అమ్మవార్లను తిలకించి పునితులైయా ్యరు.

రైతు గోడు పట్టించుకునేది ఎవరు..!

(తరువాయి) 87.4మి.మీలు కాగా ఈ ఏడాది ప్రస్తుతం 0మి.మీల వర్షాపాతం నమోదైంది. వర్షపాతం నమోదు విషయమై ప్రభాతవార్త మండల వ్యవసాయాధికారి అశోక్‌కుమార్‌ను వివరణ కోరగా ఈ విధంగా నమోదైనట్లు తెలిపారు. వర్షాపాతం గత ఏడాది కంటే ఈ ఏడాది తక్కువ మి.మీల వర్షపాతం నమోదు కావడంతో రైతులు సాగు చేసిన పంటలకు తక్కువ దిగుబడులు వచ్చాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట దిగుబడుల కోసం తీసుకున్న రుణాలను తీర్చలేక చావే శరణ్యం అంటూ కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితి ఏర్పడింది. కొన్ని గ్రామాలైతే ఇప్పటికే పొట్ట కూటి కోసం గ్రామాలను వదిలి పనుల కోసం నగరాలకు వెళ్లిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతు కార్మిక సంఘం నాయకులు కోరుతున్నారు.

పైనపటారం.. లోన లొటారంలా.. వైకాపా ప్రభుత్వం..!

(తరువాయి) గ్రామీణ ప్రాంతాల నుండి పనుల నిమిత్తం పట్టణానికి వస్తే ఆ దారులు గుంతలమయంగా ఎందుకు ఉన్నాయని నిలదీయాలన్నారు. ఏళ్లుగా పాలిస్తున్న నాయకులకు చిత్తశుద్ధి లేకనే మన ఆదోని వలసల్లో,నిరుద్యోగంలో మొదటి స్థానంలో ఉందనడానికి నాయకులు సిగ్గుపడాలన్నారు. ఆదోని ప్రజలమైన మనం ఓసారి ఆలోచించి,ఆత్మ పరిశీలన చేసుకుందామని రాబోయే ఎన్నికల్లో ఆదోని రాజకీయాంలో కొత్తనీరు కోరుకుంటుందన్నారు. ఆదోనిలో జనసేన జెండా ఎగరేసి పట్టణ,గ్రామీణ ప్రాంతంలో ఆ కొత్త మంచినీళ్లను తాగు,సాగునీటికి,అభివృద్ధికి వాడుకుందామని జనసైనికులు,ఆదోని ప్రజలనుద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు,వీరమహిళలు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల హర్షం

– వైసిపి సీనియర్ నాయకుడు,తెర్నేకల్ కొత్త కాపు మధుసూదన్ రెడ్డి

దేవనకొండ,అక్టోబరు 22,ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వం సంక్షేమంతో పాటు మరోవైపు అభివృద్ధి పనులు వేగవంతం చేసిందని వైసిపి సీనియర్ నాయకుడు తెర్నేకల్ కొత్త కాపు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఈ నెల 19వ తేదీన జరిగిన చేదోడు కార్యక్రమం విజయవంతమైనట్లు వెల్లడించారు. ఎమ్మిగనూరు శాసనసభ్యులు చెన్నకేశవరెడ్డి గంజహల్లి-తెర్నేకల్ గ్రామ రహదారి మద్యలో హంద్రీ వాగుపై బ్రిడ్జి నిర్మాణం గురించి వివరించగా రాష్ట్ర ముఖ్యమంత్రి అందుకు స్పందించి రూ.47కోట్ల నిధులు మంజూరు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ నిధుల కేటాయింపు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆలూరు నియోజకవర్గంలోని నగరడోన రిజర్వాయర్ నిర్మాణ పనులు జరిగితే ప్రజలకు సాగు,తాగునీరు అందుతుందని తెలిపారు.

పగిడ్యాల మండంలో ఆశాజనకంగా మిరపపంట దిగుబడి

పగిడ్యాల, అక్టోబరు 22,ప్రభాతవార్త :

పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాలలో మిరపపంట రైతులు సాగుచేశారు. వ్యవసాయ బావులకింద, కెసికెనాల్ ఆయకట్టు కింద మిరపపంటను సాగుచేశారు.అయితే మిరప పంట ఆశాజనకంగా దిగుబడి రావడంతో రైతుల మొఖాల్లో సంతోషం వెళ్లవిరుస్తుంది. ధరకూడాను అశించిన విధంగావుందనీ రైతులు పేర్కొంటున్నారు. పగిడ్యాలకు చెందిన రైతు గంగిరెడ్డిగారి చిట్టిరెడ్డి 3ఎకరాలలో మిరపపంట సాగుచేశారు. ఎకరాకు ఖర్చు రూ. 1.20లక్షలు ఖర్చువచ్చిందనీ ఆయన తెలిపారు. పచ్చిమిర్చి ఎకరాకు దిగుబడి 35క్వింటాళ్లువస్తుందనీ, ధరమాత్రం 50కేజీలకు రూ. 1800లు, క్వింటాలుధర రూ. 3600లు వుందనీ తెలిపారు. దాదాపు 10కోతలు పచ్చిమర్చి వస్తుందనీ పెట్టిన పెట్టుబడులు పోనూ ఎకరాకు రూ. 30000లు ఆధాయం వస్తుందనీ, మిరపపంట ఆశించినవిధంగా దిగుబడిరావడంతోపాటు గిట్టుబాటు ధరవుందనీ రైతు గంగిరెడ్డిగారి చిట్టిరెడ్డి తెలిపారు.

రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో పోటీలలో తృతీయ స్థానంలో నిలిచిన కర్నూలు జట్టు

పగిడ్యాల, అక్టోబరు 22,ప్రభాతవార్త : చిత్తూరు జిల్లా యాదమర్రిలో 20 నుండి 22వతేదీవరకు జరిగిన రాష్ట్రసాయి జూనియర్ ఖో-ఖో బాలుర జట్టు సెమిఫైనల్‌లో కర్నూలు వర్సెస్ ప్రకాసం జట్టుతో తలపడగా ప్రకాశం జట్టు విజయం సాధించింది. కర్నూలు జిల్లా బాలుర జట్టుకు తృతీయ స్థానంసాధించిందనీ ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి ఆదివారం తెలిపారు. క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ భవిషత్తులో ఖో-ఖో క్రీడాభివృద్ధి చేయడానికి తనవంతు కృషిచేస్తానన్నారు. క్రీడాకారుల శ్రేయస్సుకోసం పగిడ్యాల గ్రామములో అన్నివసతులు కల్పిస్తామనీ, పగిడ్యాల రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడానికి సిద్దంగా ఉన్నామనీ పుల్యాల నాగిరెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులను ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో- ఖో అసొసియేషన్ అధ్యక్షకార్యదర్శులు టి.శంకర్, ప్రభాకర్, ఆర్థికశాఖ కార్యదర్శి ఖలీల్ అహ్మద్ క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి అభినందించారు.

పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ

నంద్యాల క్రైం, అక్టోబరు 22,ప్రభాతవార్తః నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని ఎస్‌హెచ్ఓ పోలీస్ కార్యాలయంలో ఆదివారం దుర్గాష్టమి పండుగ పురష్కరించుకొని ఆయుద పూజ నిర్వహించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ రామకృష్ణ, టూటౌన్ సిఐ ప్రభాకర్, ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్, త్రీటౌన్ సిఐ నరసింహులు, తాలూక అర్బన్ పిఎస్ సిఐ దస్తగిరి బాబు, తాలూక రూరల్ సిఐ రవీంద్రబాబులు ఘనంగా అమ్మవారి పూజలు చేశారు. ముందుగా ఆయుదాలను పరిశు భ్రపరిచి అమ్మవారి చిత్రపటం పెట్టి వేదపండితులతో పూజకార్య క్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐలు మాట్లాడుతూ మీ చల్లని చూపులు మాపై ఉండాలని, దృష్ట శిక్షణ, శిక్ష రక్షణలో విధి నిర్వహణలో ఉండాలని పేర్కొన్నారు. సమాజానికి అంతా మంచి జరగాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు, నాగరాజు, రాంమోహన్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, నవీన్‌బాబు, పుల్లయ్య, డానియేలు రాజు సిబ్బంది పాల్గొన్నారు.

నూర్ భాషా దూదేకుల ముస్లిం సింహగర్జనను విజయవంతం చేయండి

పత్తికొండ,అక్టోబరు 22,ప్రభాతవార్త : ఈ నెల 29న గుంటూరులో జరిగే నూర్‌భాషా దూదేకుల ముస్లిం సింహగర్జనను విజయవంతం చేయాలని దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రిటైర్డ్ మహబూబ్ భాషా,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమామ్ కాశీంలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు కట్టెల మిషన్ ఆవరణలో ముస్లిం సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం స్టేట్ జాయింట్ సెక్రటరీ సుభాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వరు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు నూర్‌భాషా/దూదేకుల ముస్లిం కులస్తుల వారికి చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని అధికారంలో భాగస్వామ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మన కులస్తులు చట్టసభల్లో వెళ్లేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. వేదిక ఆంధ్ర ముస్లిం కాలేజ్ పొన్నూరు రోడ్డు గుంటూరులో జరిగే సింహగర్జనకు ఉప్పెనలా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం సింహగర్జన గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాయిబాబా,జిల్లా నాయకులు షేక్షావలి,మలకన్న,పత్తికొండ డివిజన్ నాయకులు మద్యాహ్నమయ్య, చెన్నంపల్లి హుస్సేన్‌పీరా,కనకదిన్నె హుస్సేన్,తుగ్గలి ఇమాం సాహెబ్,ఎలక్ట్రికల్ సలీం,యలమకూరు మద్యాహ్నమయ్య,టైలర్ తిక్కస్వామి, దస్తగిరి,హంప,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యన్నదాన వితరణ పథకంకు దాతలు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్22,ప్రభాతవార్త

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు చీరాల వాస్తవ్యులు వి.సుజాత అనుదాత రూ.1,01,116/-లు విరాళమును దాతలు దేవస్థానం విరాళాల కేంద్రం వద్ద సహాయ కార్యనిర్వహణాదికారి ఫణిధర్‌ప్రసాద్‌కు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

మహిషాసుర మర్ధినిదేవి అలంకారంలో అమ్మవారు

బండిఆత్మకూరు, అక్టోబరు 22,ప్రభాతవార్తః మండలంలోని నల్లమల అటవీప్రాంతంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీగంగా ఉమ సమేత ఓంకార సిద్ధేశ్వరస్వామి దేవస్థానం నందు శరన్నవరాత్రుల భాగంగా 8వ రోజు మహిషాసురమర్ధినిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారని ఆలయ ఈఓ నాగప్రసాద్, చైర్మన్ అన్నెం విశ్వనాధ్‌రెడ్డి తెలిపారు. అమ్మవారికి మహాగణపతి, మహాగణాధితిపూజ, మహాలక్ష్మీ మహాకాలి, మహాసరస్వతీ పూజ, ఏకవార రుద్రాభిషేకం పూజలు చేసి మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆదివారం మండల ఎంపిపి దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, మండల కనీ్వనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు వీరికి సాధారంగా అహ్వానం పలికి తీర్థప్రసాదాలు అందించారు. సాయంత్రం అమ్మవారికి గుడి పరిసరాల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామోత్సవాన్ని తిలకించారు.

ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

వెల్దుర్తి,అక్టోబర్22,ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలో ఆదివారం దుర్గాష్టమి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.స్థానిక అమ్మవారిశాలలో అపద్ధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు ఆధ్వర్యంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు,దసరా మహోత్సవకమిటీ సభ్యులతో కలిసి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది.చిన్నిబ్రదర్స్,అత్తులూరి సుబ్రహ్మణ్యం, కుమారులు సేవాకర్తలుగా ఉండి అమ్మవారికి ప్రత్యేక పూజలను అర్చకులు యార ్లపాటి విశ్వనాథశర్మ అర్చకత్వమున చేశారు.అనంతరం భక్తులందరికి అత్తులూరి సుబ్రహ్మణ్యం, కుమారులు,కర్నూలు వాసి తిరివీధి క్రిష్ణమోహన్ విందును ఏర్పాటుచేశారు.అదేవిధంగా స్థానిక రాజరాజేశ్వరిఆలయంలో,బ్రహ్మగుండంలో కామేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో,కర్నూలు రోడ్డు జాతీయరహదారిలో వెల్దుర్తి సమీపంలోని శ్రీ భువనగాయత్రిమాత ఆలయంలో అమ్మవార్లు దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్యసంఘం నాయకులు సముద్రాల వెంకటేశ్వర్లు,తిరివీధి సాయిప్రసాద్, ఎ.సుబ్రహ్మణ్యం,తిరివీధి రమేష్,తిరివీధి రాంప్రసాద్,కళ్లమడి సుబ్రహ్మణ్యం,సముద్రాల సురేష్,ఓంగోలు సాయి,యస్.నరేంద్ర, సముద్రాల రవి,తిరివీధి సుధీంద్ర,దసరా మహోత్సవ కమిటీ సభ్యులు ఎ.కళ్యాణ్,ఎ.కిరణ్,బడియా శివ,గోల్డ్ శేషు,యన్.వెంకి,శ్రీధర్,సంపత్,కార్తీక్,కోట్రా కాంతు,అమ్మవారిశాల శ్రీను పాల్గొన్నారు.

మహాగౌరి అలంకారంలో శ్రీ చౌడేశ్వరిమాత

బనగానపల్లె,అక్టోబర్22,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు ఆదివారం మహాగౌరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ఈవో విఎల్ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి రోజుకో అలంకరణ చొప్పున నిర్వహిస్తున్నారు.ఆదివారం 8వ రోజు అమ్మవారికి పంచామృతాభిషేకం,సహస్రనామ పూజలు విశేషంగా నిర్వహించారు.8వ రోజు ఆదివారం హైదరాబాద్‌కు చెందిన ఎస్.ఆంజనేయులు, పవన్‌కుమార్, వీరాంజనేయులు, చింత రవి,కర్నూలుకు చెందిన చింత శ్రీను,మారం కొండయ్య దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు.శరన్నవరాత్రి ఉత్సవాలను పుస్కరించుకుని అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేక మండపంలో 8వ రోజు మహాగౌరి అలంకారంలో నిలిపి భక్తులకు దర్శనాలు కల్పించారు.శ్రీ చౌడేశ్వరి మాత మూలవీరాట్‌కు పూలమాలలతో విశేషమైన అలంకరణ నిర్వహించారు. ప్రత్యేక నివేదనలు సమర్పించి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు.సాయంకాలం ప్రదోషకాల పూజలు, కుంకుమార్చనలు,చిన్నతేరులో అమ్మవారి ప్రాకారోత్సవం భక్తుల సమక్షంలో నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాలను 8వ రోజు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి శ్రీ చౌడేశ్వరిమాతను దర్శించుకుని వివిధ ఉత్సవ కార్య క్రమాలను వీక్షించి తరించారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేవారే శానిటేషన్ సిబ్బంది

– దసరా పండుగ సందర్భంగా నిత్యావసర వస్తువులు, చీరెలు, బట్టలు పంపిణి

నంద్యాల విద్య, అక్టోబరు 22,ప్రభాతవార్తః పట్టణం, ప్రజలు, మనం ప్రశాంతంగా ఆరోగ్యంగా ఉండాలంటే శానిటేషన్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమైనవని బాలాజీ కాంప్లెక్స్ ఆర్యవైశ్య సేవా సమితి అధ్యక్షులు 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్‌లాల్ పేర్కొన్నారు. ఆదివారం దసరా పండుగను పురష్కరించుకొని శానిటేషన్ సిబ్బందికి నిత్యావసర వస్తువులు, బట్టలు పంపిణి చేశారు. ఈసందర్భంగా బిగుమల్లి శ్యాం, కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్‌లాల్ మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది చేస్తునన సేవలు ప్రశంసనీయమని సిబ్బంది ప్రతిరోజు పొద్దునే వారికి కేటాయించిన వార్డుల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అపరిశుభ్రంగా ఉన్నవాటిని తొలగిస్తారు. కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు మావే అనుకొని పరిసరాలు శుభ్రం చేయడంతో ప్రజలు రోగాల భారీన పడకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. మా సేవా సమితి ద్వారా మరెన్నో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఓ ప్రణాళిక బద్దంగా ముందుకెళ్తామన్నారు. అనంతరం సిబ్బందికి నిత్యావసర వస్తువులు, బట్టలు పంపిణి చేశారు. కార్యక్రమంలో కోశాధికారి మిర్యాల చంద్రమౌలి, ఉపాధ్యక్షులు కారపాకుల కృష్ణ, కార్యదర్శులు కొప్పెర్ల గోపాల్, తొమండ్రు నాగరాజు, గౌరవ సలహాదారులు ఖండే ఆనంద్, ఖండే శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ పెద్దమ్మ తల్లి

బనగానపల్లె,అక్టోబర్22,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని టంగుటూరు శ్రీ పెద్దమ్మ దేవత ఆదివారం దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది.దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు శ్రీ పెద్దమ్మ మందిరంలో ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవిశరన్నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గాష్టమిని పురస్కరించుకుని దుర్గామాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీ పెద్దమ్మ దేవతను అందంగా అలంకరణచేసి భక్తులకు దర్శనాలు కల్పించారు.వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు శ్రీ పెద్దమ్మ దేవతను దర్శించుకున్నారు.

నూతన అధునిక పద్ధతుల్లో వైద్యం ఓ ఒరవడి

–పేద ప్రజలకు అండగా ఐఎంఏ

నంద్యాల, అక్టోబరు 22,ప్రభాతవార్తః నేటి అధునిక యుగంలో ప్రతివ్యక్తి బిజీ అయిపోయిన సమయంలో ఏ సమయాన ఏమి జరుగుతుందో అన్న బావనలో వైద్యం కూడ నూతన ఒరవడి సృష్టిస్తుందని అందుకని వైద్యరంగంలో అధునిక పద్ధతులతో నూతన విధానంలో ఎంతటి జబ్బులకైనా స్థానికంగా వైద్యం అందిచండంలో వైద్యుల పాత్ర ఎంతో ఉందని ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. పేద ప్రజలకు కూడ వైద్యం అందుబాటులోకి తెస్తుందన్నారు. ఆదివారం నంద్యాల్లో ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్వరంలో నంద్యాల జిల్లా నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు డా.వసుధారాణి, డా.ఫణీల్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా డా.విజయభాస్కర్‌రెడ్డి వ్యవహరించి కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈసంవత్సరానికి డా.వసుధరాణి అధ్యక్షురాలిగా, వచ్చే ఏడాదికి ప్రసిడెంట్ ఎలెక్టుగా డా.చిత్తులూరి మధుసూధన్‌రావు ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులు డా.భార్గవర్ధన్‌రెడ్డి, డా.జి చంద్రశేఖర్, డా.డి.మాధవి, సంయుక్త కార్యదర్శులుగా డా.రాధికా జ్యోతి, డా.ఎం సునీత, డా.నీల ప్రసాద్, కోశాధికారి డా.సురేంద్రనాథ్‌రెడ్డి, జాయింట్ కోశాధికారి డా.మురళీ, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులుగా డా.సహాదేవుడిని ఎన్నుకునారు. ఎక్స్‌అఫిషియోసభ్యులుగా డా.జప్రుల్లాను ఎన్నుకున్

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తాం.. చత్తీస్‌ఘడ్‌లో మాత్రం ప్రైవేటీకరణ వ్యతిరేకం అంటూ అమీత్ షా వైఖరిని ఖండించండి

ఆదోని,అక్టోబరు 22,ప్రభాతవార్త

కేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఆయా రాష్ట్రాలలో తమకు అనుకూలంగా వ్యతిరేకంగా ద్వంద వైఖరి అవలంభించడం జరుగుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ భాష,పిడిఎస్యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి నాగరాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు, తిరుమలేష్,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అఖండ, బిడిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వినర్ రమేష్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అంజిత్ గౌడ్,ఏఐడిఎస్ఓ నాయకులు శివరాజ్‌లు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌జిఓ భవన్ నందు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేస్తామని పార్లమెంట్ సాక్షిగా చెబుతూ వచ్చేనెల ఎన్నికల జరుగుతున్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఉన్న ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కృషి చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటన పట్ల తమ వైఖరి ఏమిటో అర్థం

అవుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. అనేక పోరాటాలు 32మంది విద్యార్థి యువజనుల ప్రాణత్యాగాలతో ఏర్పాటు చేసుకున్నటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దారుణమని,దీనికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, కార్మికులు అనేక ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. వచ్చే నవంబరు 8నాటికి కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షలు 1000రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు ప్రత్యక్షంగా ఆందోళనలు పాల్గొనడంతో పాటు ఆరోజు విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరుగుతందని తెలిపారు.

కడపలో ఉక్కు ఫ్యాక్టరీతోనే యువతకు ఉపాధి అవకాశాలు : అత్యంత వెనుకబడినటువంటి రాయలసీమ జిల్లాల అభివృద్ధి కావాలంటే రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇచ్చినటువంటి హామీ మేరకు కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని దీని ద్వారానే రాయలసీమ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగాలు దొరుకుతాయని ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏపిని అన్ని విధాలుగా నిర్లక్ష్యం చేయడంతో ఇక్కడ ఉన్నటువంటి బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం,కడపలో ఉక్కు ఫ్యాక్టరీ సాధనే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

26న ఆదోనిలో రౌండ్‌టేబుల్ సమావేశం : కడపలో ఫ్యాక్టరీ సాధన మరియు విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు,విద్యార్థి, యువజన,మహిళా,కార్మిక,మేధావులతో ఆదోని పట్టణంలో ఈ నెల 26న రౌండ్ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి,నాయకులు కార్తీక్,గోవర్ధన్,శివ,ఎస్ఎఫ్ఐ నాయకులు దినేష్, గౌస్, శశి,పిడిఎస్యు నాయకులు నరేష్, శివలోకేష్, బిడిఎస్ఎఫ్ నాయకులు సాయి, శీను, గిరీష్,పిడిఎస్ఓ నాయకులు అశోక్ తదితరులున్నారు.

బిజెపి జిల్లా కార్యదర్శిగా జి.రవికుమార్‌రెడ్డి నియామకం

నందికొట్కూరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శిగా గూడూరు రవికుమార్‌రెడ్డి నియమితులయ్యారు.బిజెపిలో సామాన్య కార్యకర్తగా, పట్టణ అధ్యక్షునిగా పార్టీ కోసం నిరంతరం పాటుబడిన గూడూరు సేవలు గుర్తించి పార్టీ అధిష్టానం కార్య

దర్శిగా నియమించారు. ఆదివారం పట్టణంలోని నాయకులు, శివాజీ హిందూ ధర్మసేన అధ్యక్షులు కాకర్ల కిరణ్‌కుమార్, నవీన్‌కుమార్, ఎబివిపి నాయకులు ఆయనకు దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. నరేంద్ర, పెద్దిప్రవీణ్, రావేంద్ర,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు బదినెహాల్ పాఠశాల విద్యార్థిని ఎంపిక

ఆదోని రూరల్,అక్టోబరు 22,ప్రభాతవార్త : ఇటీవల కర్నూలు జిల్లా పగిడ్యాలలో జరిగిన జిల్లా స్థాయి జూనియర్ ఖోఖో ఎంపిక పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత (కన్నడ) పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వైశాలి ప్రతిభ కనబరిచి ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు చిత్తూరు జిల్లా యాదాద్రిలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ రావు,వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహరాజులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వైశాలికి అభినందనలు తెలియజేశారు.

దుర్గాదేవి అలంకరణలో వాసవీమాత..

గడివేముల, అక్టోబర్22, ప్రభాతవార్త ;

దసరా శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా ఆశ్వయుజ శుద్ధ అష్టమి ఆదివారంనాడు మండలకేంద్రమైన గడివేములలోని ఆర్యవైశ్యుల కులదైవం శ్రీమత్ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంతో దర్శనమిచ్చింది. నవరాత్రుల్లో చివరిరోజు కావడంతో ఆర్యవైశ్య సోదరసోదరీమణులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని వాసవీమాత ప్రతిరూపేన దుర్గాదేవి అలంకరణలో ఉన్న వాసవీమాతను పూజించి అమ్మవారికి పుష్పార్చన, కుంకుమార్చన గావించారు. ఉభయదారులు

పార్వతిదేవికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, అమ్మవారి దర్శనార్థం పూజకు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయంత్రం సాత్విక బలిహరణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ సోమవారంనాడు విజయదశమి పండగ అని సోమవారం సాయంత్రం అమ్మవారి శశల నుంచి వాసవీమాతను ఊరేగింపుగా శమీ దర్శన కార్యక్రమం ఉంటుందని ప్రతిఒక్క ఆర్యవైశ్య సోదరసోదరీమణులు అందరూ తప్పక పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదన్‌గుప్తా, కార్యదర్శులు, ఆర్యవైశ్య సోదరసోదరీమణులు పాల్గొన్నారు.

నెమలి ఈకలు అలంకారంలో మహాయోగి లక్ష్మమ్మవ్వ వారు

ఆదోనిలీగల్, అక్టోబర్22, ప్రభాతవార్త ; దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదోని పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ నెమలి ఈకల అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఆలయ ధర్మకర్త రాయచోటి రామయ్య, రాయచోటి సుబ్బయ్య ఆధ్వర్యంలో అవ్వవారికి నెమలి ఈకల అలంకరణలో అలంకరించి హారతులు ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

మహిషాసురమర్దిని అలంకారంలో మాతా పరమేశ్వరి

ఆదోనిటౌన్, అక్టోబర్22, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలోని మండిగిరి మున్సిపల్ కాలనీలో వెలిసిన మాతా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా 8వ రోజు ఆదివారం మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

'అబ్దులాపురంలో బాబుతో నేను కార్యక్రమం ..'

కొలిమిగుండ్ల, అక్టోబరు 22, ప్రభాతవార్త : మండలంలోని అబ్దులాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ రాజకీయ కక్షతో జరిగిందని, ప్రజా వేదిక ద్వారా సామాన్య ప్రజలకు వివరించారు. చంద్రబాబుతోనే తామున్నామంటూ టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంతో తిరిగి చంద్రబాబు పట్ల ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరును, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, అశ్వత్‌రెడ్డి, లక్ష్మీనారాయణమ్మ, భూపాల్, ఫ్రేమ్, హరి, రమణ, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

'పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ ..'

కొలిమిగుండ్ల, అక్టోబరు 22, ప్రభాతవార్త : మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని పోలీస్ స్టేషన్‌లో ఆదివారం దుర్గాష్టమిని పురస్కరించుకొని ఆయుధ పూజ కార్యక్రమాన్ని సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్‌లోని ఆయుధాలను ప్రత్యేకంగా శుభ్రపరిచారు. అనంతరం ఆయుధాలను పూజ గదిలో వుంచి, వేద పండితులు ఆలూరి రాఘవేంద్రప్రసాద్‌చే మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర వ్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు నరసింహులు, బాస్కర్, కానిస్టేబుల్స్ మహబూబ్‌వలి, వీరేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాదాసి-మాదారి కురువ నూతన కమిటీ ఎన్నిక

హొళగుంద,అక్టోబరు 22,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ మాదాసి-మాదారి కురువ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెద్దయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామమోహన్ ఆద్వర్యంలో ఆదివారం హొళగుంద మండల మాదాసి-మాదారి కురువ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలూరు తాలుక అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య,కమిటీ సభ్యుల పర్యవేక్షణలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కాలిక ప్రసాద్,గౌరవ సలహాదారుడుగా కోగిలతోట శేషప్ప,దిసి బొజ్జన్న,డాక్టర్ రామాంజనేయులు, మండల అధ్యక్షుడిగా పంపన్న,మండల ఉపాధ్యక్షుడిగా రవిస్వామి,బసవరాజు, మండల ప్రధాన కార్యదర్శిగా ఎల్లార్తి లక్ష్మన్న,నిర్వాహక అధ్యక్షుడు వందవాగిలి గర్జప్ప,కోశాధికారి మైలారి,సహాయ కార్యదర్శి గాదిలింగ,కార్యవర్గ సభ్యులుగా నరెగలప్ప,శివకుమార్,సిద్దప్ప,రామకోటి,లింగంపల్లి భీమ,గొరవ వీరేష్‌లను కమిటీ సభ్యులుగా అందరి ఆమోదయోగ్యంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామమోహన్, ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి మల్లయ్యలు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో మాదాసి కురువల ఓట్లు దాదాపు 62వేలు ఉన్నాయన్నారు. ఇంత పెద్ద సామాజిక వర్గం ఉన్న ఈ నియోజకవర్గంలో మాకు ప్రభుత్వాలు కానీ పార్టీలు కానీ ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండ మమ్మల్ని వెనక్కు నెట్టివేయడం జరిగిందని ప్రధానంగా మా యొక్క డిమాండ్ మా కులం పూర్తి పేరుతో మాదాసి-మాదారి కురువ ఎస్‌సి సర్టిఫికేట్స్ జారీ చేయాలన్నారు. అలాగే మా బీరప్ప స్వామి పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. గొరవయ్యలను కళాకారుల కింద గుర్తించి పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో మాకు ఒక ఎకరా ప్రభుత్వ భూమిని కనకదాసు భవనానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు తాలుక గౌరవ అధ్యక్షుడు రంగన్న,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,వందవాగిలి సర్పంచ్ భర్త శేషప్ప, ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్,హొళగుంద గాదిలింగప్ప,మల్లికార్జున,చిన్న, చాగప్ప,కెంప గాదిలింగ,రాయన్న సంఘం ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి మంజునాథ్,కనకశ్రీ యూత్ నాయకులు ఎస్‌కె గిరి,మరిమల్ల,రమేష్,చిన్నహ్యాట వార్డుమెంబర్ మంజు,బిజి హళ్లి భీమా,తిప్పేష్,ఎల్లార్తి రాము,పంచర్ సేసి,ఉంచకై సేశి,గాదిలింగ,లింగంపల్లి ముక్కన్న,పులికొండ,గాది,సమ్మతగేరి పరుశురామ తదితరులు పాల్గొన్నారు.

30న దుర్గా భోగేశ్వరంలో దుకాణాల ఏర్పాటుకై వేలం

గడివేముల, అక్టోబర్22, ప్రభాతవార్త ; మండలంలో దక్షిణకాశీగా పేరుగాంచిన గడిగరేవులలో కొలువైన శ్రీ దుర్గాభోగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాసం నుంచి ఒక సంవత్సరంపాటు టెంకాయలు, మిఠాయి తదితర దుకాణాలను ఏర్పాటు చేసుకోవడానికి వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ ఐసాని సునీల్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30న ఆలయ ఆవరనలో జరిగే వేలం పాటలో ఆసక్తిగలవారు పాల్గొనాలని సూచించారు.

ఉరుకుందలో ఆటో స్టాండు ఏర్పాటు చేయాలి

కౌతాళంరూరల్, అక్టోబర్22, ప్రభాతవార్త ; ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి దేవాలయం సమీపంలో ఆటో స్టాండును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య అన్నారు. మండలంలోని ఉరుకుంద దేవస్థానం వద్ద ఆటో కార్మికులు కొత్తగా సీఐటీయూ యూనియన్‌లో చేర్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య మాట్లాడుతూ ఆటోకార్మికులు కొంతమంది ఉన్నత చదువులు చదివినా అనేకమంది నిరుద్యోగులుగా మారి ఉద్యోగ అవకాశాల కోసం ఆటో కార్మికులుగా మారి అప్పులు చేసి ఆటోలు కొని కుటుంబ జీవనం సాగిస్తున్నారన్నారు. వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు అందకపోగా, జీవోనంబర్ 21 ఈ చలానా ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా అనేక రకాలుగా ఆటో కార్మికులకు భారాలు వేస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఉరుకుంద దేవస్థానానికి భక్తాదులు వేలాది మంది వస్తున్నారని, అక్కడికి వచ్చే భక్తాదుల వల్ల ఆటో డ్రైవర్‌లకు జీవనాధారంగా మారాయన్నారు. ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించి ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ప్రయాణికులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని, సాటి ఆటో కార్మికులతో సఖ్యతగా ఉండాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆటోయూనియన్ అధ్యక్షులుగా నరసింహులు, ఉపాధ్యక్షులుగా పక్కీరయ్య, నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా వీరారెడ్డి, జాయింట్ సెక్రటరీగా తాయప్ప, సుందర్‌రాజుతో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

దుర్గాదేవిగా దర్శనమిచ్చిన గాయత్రిమాత

ఆస్పరి,అక్టోబరు 22,ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఆస్పరి సమీపాన రామతీర్థం కొండల్లో వెలసిన శ్రీ పంచముఖీ గాయత్రీమాత ఆలయంలో అమ్మవారు ఆదివారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు రూపామోహన్‌శర్మ ఆద్వర్యంలో వేదపండితులు శ్రీనివాసరావు,అనిల్ శర్మ,రామసుబ్బయ్యశాస్త్రిలు ఆలయంలో అమ్మవారికి గంగపూజ,ఆకుపూజ, పుష్పాభిషేకం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం,చండీ హోమం, మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. అలాగే హోమ కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏనిమిదవరోజు మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. రామతీర్థం కొండ అమ్మవారి నామస్మరణతో మారుమోగిపోయింది. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో శంకరబండ సర్పంచ్ విజయలక్ష్మి, వైసిపి మండల కోకన్వినర్ పురుషోత్తంరెడ్డి,ముత్యాల రెడ్డి, నారాయణరెడ్డి, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

తెదేపా క్లస్టర్ యూనిట్,బూత్ కన్వినర్ల సమావేశం

దేవనకొండ,అక్టోబరు 22,ప్రభాతవార్త : ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు ఆదివారం దేవనకొండలోని తెదేపా కార్యాలయంలో మండల కన్వినర్ విజయభాస్కర్ గౌడ్ అధ్యక్షతన క్లస్టర్ యూనిట్,బూత్ కన్వినర్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును,తెదేపా ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి బూత్ ఇంచార్జ్ వారి వారి బూతుల్లో మన టిడిపి సానుభూతి పరుల ఓట్లు ఉన్నాయా..లేదా..సరి చూసుకోవాలన్నారు. అక్రమంగా మన వారి ఓట్లు తొలగిస్తే బిఎల్ఓల మీద కోర్టులో కేసులు వేస్తామని హెచ్చరించారు. 100ఓటర్లకు ఒక కుటుంబ సారథిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బడిగింజల రంగన్న,ఉచ్చిరప్ప,రామారావు నాయుడు,వీరేష్,మల్లయ్య,సర్పంచ్‌లు భాస్కర్, నాగరాజుగౌడ్,చిన్న రామప్ప,ఎంపిటిసి తిమ్మప్ప,క్లస్టర్ ఇంచార్జ్ వెంకటస్వామి గౌడ్,యూనిట్ ఇంచార్జ్‌లు రాజశేఖర్‌గౌడ్,లతీఫ్, దేవేంద్రగౌడ్,మస్తాన్, చాంద్‌భాషా,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పెద్దయ్య,తెలుగు యువత నాయకులు రాజాసాబ్,నాగేష్, పురుషోత్తం గౌడ్,ఐటిడిపి నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో మినీ మైసూరు దసరా ఉత్సవాలకు చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు..

– ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కౌతాళంరూరల్, అక్టోబర్22, ప్రభాతవార్త ; కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలో దసరా ఉత్సవాలకు మారుపేరైన మినీ మైసూరు అనే పిలబడే వల్లూరు గ్రామంలో ఈనెల 24వ తేదీన జరిగే ఊరేగింపు ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. శ్రీ రామలింగేశ్వరం దేవస్థానంలో హాల్వి మఠం పీఠాధిపతి శ్రీశ్రీ అభినవ మహంతమహాస్వాముల వారి ఆదేశాల మేరకు ప్రతిరోజూ సాయంత్రం శ్రీ శాంభవిదేవి మహాత్మాజీవన చరిత్రను కమ్మలదిన్నె శరణయ్యస్వామి, మహంతయ్య స్వామి పురాణపఠనం చేస్తున్నారు. ప్రతిరోజూ పురాణ ప్రవచన కార్యక్రమానికి వందలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. ఆరవ రోజు శుక్రవారంనాడు శ్రీ అభినవ మహంత మహాస్వాముల వారికి తులాభారం కార్యక్రమం నిర్వమించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విశ్వపురం ప్రసిద్ధి దసరా ఉత్సవాలుగా ప్రసిద్ధి పొందిన మైసూరు నగరం తర్వాత మినీ మైసూరు అనే పేరుగాంచిన మండలంలోని వల్లూరు గ్రామంలో మంగళవారం ఆయుధపూజ, బన్ని ఉత్సవాలు, బుధవారంనాడు శాంభవిదేవి పల్లకోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు. గ్రామంలో జరిగే దసరా ఉత్సవాలకు కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల నలుమూలల నుంచి బక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని, వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు తలిపారు.

కార్యకర్త మృతదేహానికి శ్రీనివాస్‌రెడ్డి నివాళులు

మంత్రాలయం,అక్టోబర్ 22,ప్రభాతవార్త: నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త రవిచంద్రారెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి మృతి చెందిన కార్ యకర్త మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.టిడిపి కార్యకర్త కుటుంబానికి ఎల్లప్పుడూ అ ండగా ఉంటామని హామీ ఇచ్చారు.వీరివెంట మీడియా కో-ఆర్డినేటర్ విజయరామిరెడ్డి,ఎల్లారెడ్డి,సూగూరు నాగేష్,సాల్మన్‌రాజు, నీలకంఠ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ భీమా పేదలకు వరం

ఆస్పరి,అక్టోబరు 22,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ భీమా పేదప్రజలకు వరంలాంటిదని డి కోటకొండ సర్పంచ్ విజయలక్ష్మి,బిటి సుంకన్నలు అన్నారు. ఆదివారం బైలు పత్తికొండ గ్రామంలో బురుజింటి నాగార్జున అనారోగ్యంతో మృతిచెందడంతో మట్టిఖర్చుల కోసం రూ.10వేలు కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ వైఎస్సార్ భీమా ప్రవేశపెట్టడంతో పేదలకు ఎంతో ఆసరగా ఉంటుందన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశపెట్టి పేదలకు అండగా వున్నారన్నారు. ప్రభుత్వం తరుపున రావాల్సిన బెనిఫిట్స్‌ను మృతుడి కుటుంబ సభ్యులకు అందచేస్తామన్నారు. మిగిలిన రూ.90వేలు నామిని అకౌంట్‌లో జమచేస్తామన్నారు. మృతుడి కుటుంబానికి అన్ని సంక్షేమ పథకాలు అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ వీరప్రతాప్,వైసిపి నాయకులు బిటి రంగన్న,నరసింహులు,వాలంటరీ సుధ, గ్రామపెద్దలు వున్నారు.

మృతురాలి కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ

దేవనకొండ,అక్టోబరు 22,ప్రభాతవార్త : నేపాల్ నుండి వలసవచ్చి గురక పనులు చేసుకుంటూ నివాసం ఉంటున్న రానా బహదూర్ భార్య పార్వతి గత 10రోజుల క్రితం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందింది. మండల సహకార సొసైటీ అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ కుమారుడు మండల వైసిపి నాయకులు కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు వారి ఆర్థిక దీన పరిస్థితిని తెలుసుకుని ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు విలువగల 100కేజీల బియ్యం,10 కేజీల కందిబేలు,5కేజీల చక్కెర,14లీటర్ల మంచి నూనె ఇతర సరుకులు అందచేశారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదలకు తనవంతు సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మృతురాలికి ఐదుగురు కూతుళ్లు, ముగ్గురు కుమారులు కలరు. ఈకార్యక్రమంలో సహకార సొసైటీ సిఈఓ రహంతుల్లా,వైసిపి నాయకులు చిన్నయ్యశెట్టి,పల్లెదొడ్డి చంద్రన్న, తిరుమలేష్ నాయుడు,సహకార సొసైటీ సిబ్బంది,రమణ,బషీర్,వేణు గోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న జాయింటు కలేక్టర్

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్22,ప్రభాతవార్త

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆదివారంనాడు నంద్యాల జిల్లా జాయింటు కలేక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి ఐ.ఎ.ఎస్ శ్రీశైల మల్లన్న దర శ్నార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదనంతరం వారు శ్రీస

పోలీస్ స్పందన తాత్కాలిక రద్దు

నంద్యాల క్రైం, అక్టోబరు 22, ప్రభాతవార్తః

విజయదశమి పండుగ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే పోలీస్ స్పందన కార్యక్రమం తాత్కాలిక రద్దుచేసినట్లు జిల్లా ఎస్పీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి స్పందనకు వచ్చే ఫిర్యాదు దారులు రావద్దని తెలిపారు. ఫిర్యాదుదారులు ఈప్రకటన గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యధావిధంగా పోలీస్ స్పందన కార్యక్రమం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరుగుతుందని తెలిపారు.

సి.యం.రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

నందికొట్కూరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నలుగురికి మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ లబ్దిదారులకు అందజేశారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో నందికొట్కూరుకు చెందిన షేక్‌వలికి రూ.2లక్షలు, బ్రాహ్మణ కొట్కూరు మొల్ల నసీరుద్దీన్‌కు రూ.1.80లక్షలు, ఇస్కాల లింగస్వామికి రూ.1.20లక్షలు, అల్లూరు కురువ కృష్ణవేణి రూ.60వేలు మంజూరు అయినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. సి.యం.రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిదని దీనిని సద్వినియోగం చేసుకొని అందరు ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి

- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

నంద్యాల క్రైం, అక్టోబరు 22, ప్రభాతవార్తః

జిల్లాలోని ప్రతి సబ్ డివిజన్‌పరిధిలో రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశించారు. ఆదివారం నేర సమీక్ష సమావేశం విడియోకాన్ఫరెన్స్ అయన నిర్వహించారు. నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్, సబ్ డివిజన్‌లు సర్కిల్ పోలీస్‌స్టేషన్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. కేసులపై పురోగతిని సాధించాలని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో విఐ కేసులు తగ్గిస్తు నిర్ణిత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కారదిశకు తీసుకురాలన్నారు. అరెస్టులు, చార్జీషీట్‌లు, సమన్లు, నాన్‌బెయిల్‌బుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదేశించారు. నేరస్థులపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరాల నుండి తప్పించుకునే వీలులేకుండా న్యాయస్థానాల్లో ప్రవేశపెట్టి నేరస్థులకు శిక్షపడే విధంగా అన్ని అధారాలతో చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శి క్షే త్రస్థాయిలో ఉద్యో గ నిర్వహణ చేయాలన్నారు. హైవే వాహన తనిఖీలు నిర్వహించాలని అదేశించారు. దొంగతనాలు జరిగే ప్రాంతాల్లో గస్తీని ముమ్మరం చేయాలని అదేశించారు. మహిళా ఫిర్యాదుల పట్ల సకాలంలో స్పందిస్తు న్యాయం జరిగేలా చూడాలని అదేశించారు. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం సమగ్రమైన నివేదికను సమర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు, డిసిఆర్‌బి సిఐ జయరాముడు, చంద్రబాబు నాయుడు, సిఐలు పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం: ఎంఎల్ఎ

- ప్రజలందరకీ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం..

- వైద్య రంగానికి జగనన్న పెద్దపీట..

- వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లను ప్రారంభించిన ఎంఎల్ఎ

చింతకుంట/దుద్ది(కోసిగి), అక్టోబరు 22, ప్రభాతవార్త :

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, వైద్య రంగానికి పెద్దపీట వేసి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు..ఆదివారం మండల పరిధిలోని చింతకుంట, దుద్ది గ్రామాల్లో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లను ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన ప్రారంభించారు..ఈ సందర్భంగా మండల ఇంచార్జీ, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ రెండు ప్రారంభోత్సవ కార్యాక్రమాల్లో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం అనేవి పేదలకు చేరువ అయినప్పుడే వారి జీవితాల్లో మార్పు వస్తుందన్నారు.. వైద్యం కోసం ఎంతో మంది ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉందన్నారు.. కాగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా మంత్రాలయం నియోజక వర్గంలో పది హెల్త్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.. ప్రతి కేంద్రంలో ఎంబీబీఎస్ వైద్యులతో పాటు నిపుణులైన వైద్య సిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తామన్నారు..ఈ హెల్త్ క్లీనిక్‌లలో రోగుల కోసం వెయిటింగ్ గది, ప్రసూతి గది, లేబొరేటరీ, ఇలా అన్ని వసతులు కల్పించి ఏకంగా 62 రకాల వైద్య పరీక్షలను అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొస్తే దానిని చంద్రబాబు అధికారంలోకి వచ్చాకా 2014 నుండి 2019 వరకు ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసారని గుర్తు చేసారు..ఇక వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఆరోగ్యశ్రీలో రూ.3 లక్షలున్న వార్షిక పరిమితిని రూ.5 లక్షలకు పెంచడమే కాకుండా ఎన్నో వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స అందించడం జరుగుతోందన్నారు.. ముఖ్యంగా గ్రామ స్థాయిలో వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ విధానానికి శ్రీకారం చుట్టి సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు.. గడిచిన 25 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కొనసాగుతోందని, ప్రతి సచివాలయం పరిధిలో వాలంటరీలు, సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సర్వే చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు.. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు బెట్టన్నగౌడ్, ఎంపిడివో రాజేంద్రప్రసాద్, పంచాయతీరాజ్ డిఈ అశ్వత్థామ, ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, చింతకుంట సర్పంచ్ నర్సప్పగారి పద్మ, నాయకులు దశరథరెడ్డి, మఠం జగదీష్‌స్వామి, మాజీ జెడ్‌పిటి దళవాయి మంగమ్మ, చింతకుంట నాయకులు నర్సప్పగారి ఈరన్న, మాన్వీ వెంకటేశ్, మాణిక్యరాజు, దుద్ది నాయకులు గొర్లి నాగేష్, కెయి.నరసింహులు, జయ రాములు, రామలింగప్ప, వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు..

శ్రీ చౌడేశ్వరిదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాటసాని కుటుంబ సభ్యులు

బనగానపల్లెరూరల్,అక్టోబర్22,ప్రభాతవార్త:

బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎనిమిదవ రోజున శ్రీ చౌడేశ్వరిదేవి మహాగౌరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగానే బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ,కుమారుడు కాటసాని ఓబుల్‌రెడ్డి సతీమణి కాటసాని మేధాశ్రీరెడ్డి తోపాటు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కుమారుడు కాటసాని శివనరసింహారెడ్డి దంపతులు మహాగౌరి అలంకరణలో ఉన్న శ్రీ చౌడేశ్వరిదేవిని దర్శించుకుని అమ్మవారికి పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు అలాగే ప్రత్యేక పూజలను నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుటుంబ సభ్యులు ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వహణాధికారి విఎల్ఎన్ రామానుజన్, ఆలయ అర్చకులతో వారికి పూర్ణకుంభం,మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ప్రదక్షిణలు చేసిన అనంతరం అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నవంబర్ 2వ తేదిన నిర్వహించనున్న అమ్మవారి బాలాలయం కార్యక్రమం గురించి నందవరం గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలతో చర్చించారు.ఈ బాలాలయం కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు నందవరం గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్ య్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ,కర్నాటక, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు కూడా అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తుంటారని దీనిని దృష్టిలో పెట్టుకుని ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు,సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు.అదే విధంగా ఈ ఆలయం అభివృద్ధి ఎంతో మంది భక్తుల సహకారంతో జరుగుతుందని ఆయన తెలియజేశారు. సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, బళ్లారి,బెంగుళూరుకు చెందిన భక్తులు కూడా అమ్మవారి పై ఉన్న భక్తితో వారి వంతు విరాళాలను విరివిగా అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.కావునా ప్రతిఒక్కరు ఆలయంలో జరగనున్న బాలాలయం కార్యక్రమం,ఇతర కార్యక్రమాలకు సహకరించి విజయవంతం చేయాలని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విఎల్ఎన్ రామానుజన్,గ్రామ సర్పంచ్ తులసిరెడ్డి,నాగేశ్వరరెడ్డి,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గా నిమజ్జన మహోత్సవానికి ఏర్పాట్లు పరిశీలించిన మాజీ ఎంపీ టీజీ

కర్నూలు విద్య, అక్టోబరు 22,ప్రభాతవార్తః

దేవి శరన్నవరాత్రుల వేడుకల సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఈబుధవారం జరగనుంది. నగరంలోని సంకల్‌బాగ్‌లో ఉన్న తుంగభద్ర నది తీరంలోని దుర్గా షూట్ వద్ద నిమజ్జనానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈసందర్భంగా జరుగు పనులను మాజీ రాజ్యసభ సభ్యుల టీజీ వెంకటేష్ స్వయంగా పరిశీలించారు. దుర్గాషూట్ వద్ద నిమజ్జనం సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటికే దుర్గాషూట్ వద్ద పారిశుద్ధ్య పనులతో పాటు దుర్గాషూట్ సుందరంగా అలంకరించే కార్యక్రమాలు జరుగుతున్నాయి. బుధవారం సాయంత్రం జరిగే అమ్మవారి విగ్రహ ఊరేగింపు నిమజ్జన కార్య క్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

ఆదిదంపతులకు పట్టు వస్త్రాలు సమర్పణ

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్22,ప్రభాతవార్త

శ్రీశైలమహాక్షేత్రంలో జరిగే దసర మహోత్సవాలను పురస్కరించుకోని ఆదివారంనాడు కంచికామకోటిపీఠం వారు స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు.కంచి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారి సూచనల మేరకు ఈ పట్టువస్త్రలను సమర్పించినట్టుగా స్థానిక శంకరమఠం సిబ్బంది తెలిపారు.ఉదయం పట్టువస్రాలతో ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న వీరికి దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు,ఉభయ దేవాలయాల ప్రదానార్చకులు,ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి ఐ.ఎన్.వి మొహన్ తదితరులు సాదర స్వాగతం పలికారు.అనంతరం వీరు సంప్రదాయబద్ధంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ఎం.విజయలక్ష్మి,మదుసుదన్‌రెడ్డి,ప్రత్యేక ఆహ్వనీతులు తన్నీరు ధర్మరాజులు పాల్గొన్నారు.అదే విధంగా ఈ కార్యక్రమములో స్థానిక కంచిమఠ కార్యదర్శి గూడా రామమోహన్‌శర్మ,కంచిమఠం సిబ్బంది పాల్గొనా్నరు.

శ్రీదుర్గాదేవిగా దేవిగా శ్రీవాసవికన్యాకాపరమేశ్వరిదేవి

నందికొట్కూరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త:

దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ప్రత్యే క అలంకారంలో ఆదివారం శ్రీదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాష్టమి సంధర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విశేష పూజలు, వరుణహోమం ఆలయ ప్రధాన అర్చకులు చిత్తూరు సురేష్‌శర్మ, హేమరామఫణిశర్మ పర్యవేక్షణలో సకాలంలో వర్షాలు కురవాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బీరబొమ్మ నాగసత్యనారాయణ, ఆర్వేటి సుబ్రమణ్యం, వీరబొమ్మ శ్రీనువాసులు, గ్రంధి కృష్ణమూర్తి, బచ్చు శ్రీనువాసులు, కల్కి శ్రీనువాసులు, యువజన సంఘం, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుని సన్నిధిలో ఇస్రో చీఫ్ జనరల్ మేనేజరు పూజలు

మహానంది, అక్టోబరు 22, ప్రభాతవార్తః ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం ఇస్రో చీఫ్ జనరల్ మేనేజరు రమణారెడ్డి వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యే క పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనం, స్వామితీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును అరెస్టు చేయడం అన్యాయం

కర్నూలు న్యూసిటి, అక్టోబరు 22,ప్రభాతవార్తః

తెలుగుదేశం పార్టీ అధినేతలు చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తు కర్నూ్నలు నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ టీజి భరత్ అధ్వర్యంలో టిడిపి నేతలు నిరసన కార్యక్రమం చేశారు. నగరంలోని కలెక్టరేట్ ఎదురుగా వున్న గాంధీజీ విగ్రహం ఎదురుగా చెవిలో పూలు పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. చంద్రబాబుకు న్యాయం జరగాలని నినాదాలు చేశారు. ఎలాంటి అధారాలు లేకుండా ఆయనను అన్యాయంగా అరెస్టుచేసి జైల్లో పెట్టారని వారు మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు ఏనాడు అవినీతి చేయలేదన్నారు. ఆయనపై పెట్టిన కేసుల్లో ఎలాంటి అధారాలు లేవన్నారు. రాష్ట్ర ప్రజలందరు చంద్రబాబు వైపు ఉన్నారని తెలిపారు.టిడిపి నేతలు నాగరాజుయాదవ్, అబ్బాస్, ముంతాజ్‌బేగం, గున్నామార్క్, పరమేశ్వర్‌రెడ్డి, వినోద్ చౌదరి, తిమోతి, రామాంజనేయులు, నంది మధు, నరసింహులు, రాజశేఖర్ యాదవ్, మోహన్, పాల్‌రాజ్, యేసు రాజశేఖర్‌రెడ్డి, ప్రకాష్, రామకృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు

భారతీయులంతా సోదరభావంతో జీవించాలి

- ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రారాజు



మంత్రాలయం,అక్టోబర్ 22,ప్రభాతవార్త: దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న ప్రజలంతా సోదరభావంతో జీవించాలని ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుఅన్నారు.కాంగ్రెస్ పార్టీ జతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర నియోజకవర్గంలో ప్రవేశించి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా మంత్రాలయం నుండి మాధవరం గ్రామం వరకు కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు,నియోజకవర్గ ఇంఛార్జ్ బాబురావు ఆధ్వర్యంలో బైక్‌యాత్ర నిర్వహించారు.ముందుగా ఏపిసిసి అధ్యక్షులు రుద్రరాజుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం మాధవరం గ్రామం వరకు బైక్‌యాత్ర చేశారు.బైక్‌యాత్ర అనంతరం మాధవరం సర్కిల్‌లో ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరూ కులాలు,మతాలకతీతంగా జీవించాలనే సదుద్దేశంతో ఈ జోడోయాత్ర చేసినట్లు తెలిపారు.కణ్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు 4000 కి.మీ ఈ యాత్ర చేయడం జరిగిందన్నారు.మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్యను చేయడం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.మనదేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశమన్నారు.ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీలు అందరూ కలిసి మెలిసి ఉన్నప్పుడే మనదేశాన్ని మనం కాపాడుకోవచ్చన్నారు.రాష్ట్రంలో జగన్,చంద్రబాబులు ఇద్దరూ ప్రధాని మోడీకి బాణిసలుగా మారారన్నారు.దేశంలోని ప్రజలకు సుపరిపాలన అందించాలంటే రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్,ఏఐసిసి కార్యదర్శి,రాష్ట్ర ఇ ంఛార్జ్ మయప్పన్,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి,ఎస్‌సిసెల్ రాష్ట్ర అధ్యక్షులు సాకే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి... ఎస్పీ కృష్ణకాంత్

: డ్రోన్ కెమెరా, విడియో కెమెరాలతో నిఘా

: 1000 మంది పోలీసులతో భద్రత

కర్నూలు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

దసరా పండుగను పురస్కరించుకొని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బన్ని ఉత్సవానికి 1000 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఇందులో అడిషనల్ ఎస్పీ ఒకరు , 9 మంది డిఎస్పీలు, 29 మంది సిఐలు, 66 మంది ఎస్సైలు, 155 మంది ఎఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు, 377 మంది కానిస్టేబుళ్ళు, 48 స్పెషల్ పార్టీ బృందాలు, 2 పట్లాన్ల ఎపిఎస్పీ బలగాలు, 185 మంది హోంగార్డులు బన్ని ఉత్సవం బందోబస్తు విధులలో పాల్గొంటారని తెలిపారు. బన్ని ఉత్సవంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి, అల్లర్లు, నిప్పులు విసరడం వంటివి సృష్టిస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాము. నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించడానికి 100 నైట్ విజన్ సిసి కెమెరాలు, 600ఎల్ఈడీ లైట్లు, డ్రోన్ కెమెరా, విడియో కెమెరాలను వినియోగిస్తున్నాము. ఉత్సవంలో ఏలాంటి రక్త గాయాలు కాకుండా పూర్తిగా అదుపులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. బన్ని ఉత్సవంలో ఫైర్ సిబ్బంది, వైద్యసిబ్బంది, బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తుల్లో మార్పు రావాలని, ఈ కర్రల సమరానికి స్వస్తి పలకాలని దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ విజ్ఞప్తి చేశారు..

రైతన్నలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- ఎకరాకు రూ.50వేలు తక్షణ సాయంగా ఇవ్వాలి

- పంటపొలాలను పరిశీలించిన పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

ఆలూరు,అక్టోబరు 22,ప్రభాతవార్త

ఖరీఫ్‌లో పంటలు వేసి నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో హులేబీడు గ్రామం నందు వేరుశనగ పంట పొలాలను ఏపి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,ఏఐసిసి సెక్రటరీ,రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మయ్యప్పన్‌లు పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో రైతు మాట్లాడుతూ వర్షాలు లేక తమ పొలాల్లో వేసుకున్న పంటలన్నీ తమ కళ్లెదుటే ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల పెట్టుబడి కోసం వేలాది రూపాయలు అప్పు చేసి పంటల కోసం పెట్టుబడి పెట్టామని వాపోయారు. తాము పంటల కోసం పెట్టిన పెట్టుబడి ఎలా తీర్చాలో తెలియడం లేదని తమను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు. పిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో వర్షాలు తక్కువగా పడటం,సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడంతో,ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వేరుశనగ,పత్తి,మిరప ఇతర పంటలు వేసి తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి తక్షణమే సాయంగా ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు మధుయాదవ్,ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఆకె శంకర్, కర్నూలు,నంద్యాల జిల్లాల అధ్యక్షులు బాబురావు,లక్ష్మీ నరసింహయాదవ్, ఆలూరు మండల అధ్యక్షులు తుంబళబీడు లక్ష్మన్న,ఎస్‌సి సెల్ తాలుక అధ్యక్షులు ఈరన్న,తాలుక ప్రధాన కార్యదర్శి వరకుమార్, హొళగుంద మండల మైనార్టీ నాయకులు అమానుల్లా,చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, చిప్పగిరి వినోద్‌కుమార్, ఖాజీపురం రాంబాబు, విజయ్‌కుమార్, నగరడోన శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

చోరులు..మహాఘటికులు..!

- ఇంటికి తాళం కనిపిస్తే..ఆ రాత్రే కన్నం..

- గత నెల రోజులుగా పెరిగిపోతున్న దొంగతనాలు..

- ఒకే రోజు మూడు చోట్ల దొంగతనాలు..

కోసిగి అక్టోబరు 22,ప్రభాతవార్త : కోసిగిలో చోరులు మహాఘటికులుగా మారారు.. ఎందుకంటే ఇంటికి తాళం కనిపిస్తే చాలు ఆ రాత్రే ఇంటికి కన్నం వేసి దర్జాగా దోచుకుని వెళ్తున్నారు..ముఖ్యంగా గత నెల రోజులుగా కోసిగిలో దొంగతనాలు బాగా పెరిగిపోయాయని చెప్పవచ్చు..శనివారం రాత్రి కోసిగిలోనే ఒకే చోట మూడు దొంగతనాలు జరిగాయి.. కాగా ఇందులో చల్లా శ్రీనివాసులు అనే వాసవి బుక్ యజమాని తన అత్తగారి ఊరు సింధనూరుకు వెళ్లారు ఉదయం వెళ్లిన వారు సాయంత్రం రావాలనుకున్న సమయంలో తమకు బస్సు తప్పిపోవడంతో ఆ రాత్రి అక్కడే నిలిచిపోయారు..కాగా ఈ విషయం తెలుసుకున్న చోరులు దర్జాగా చల్లా శ్రీనివాసులు ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న రెండు తులాల బంగారు ఆభరణాలు తస్కరించుకుని వెళ్లారు.. అంతేకాక పక్కనే ఉన్న ఓంశాంతి ధ్యాన కేంద్రంలోకి చొచ్చుకుని వెళ్లి అక్కడ చందాల రూపంలో ఉన్న పది వేల రూపాయలను తీసుకుని వెళ్లారు.. ఇక చల్లాశ్రీని ఇంటి పక్కనే ఉన్న కొల్లి పార్థసారధి ఇంట్లో అందరూ ఉన్నప్పటికి బయట తలుపులు పగలగొట్టుకుని లోపలకి వెళ్లారు..రెండో తలుపులు లోపల గడి ఉండడంతో ఇంట్లో వ్యక్తులు ఉన్నారని తెలుసుకుని పరారైనట్లు సమాచారం.. అంతేకాక గత నెల రోజులుగా దొంగలు చెలరేగిపోతున్నారు.. దొంగతనం జరిగిన విషయాన్ని పోలీసులు దృష్టికి వెళ్లగా వారు వెంటనే క్లూస్ టీంను పిలిపించి సోదాలు నిర్వహించారు.. ఇందులో భాగంగా చల్లాశ్రీనివాసుల ఇంట్లోని బీరువాకు పడిన వేళ్లు ముద్రలను తీసుకున్నారు.. ఇంటి మొత్తం సోదా చేసి అనుమానం ఉన్న చోట్లలో ముద్రలు సేకరించారు.. ఈ దొంగలు బయటి వారు కాదని ఇక్కడి వారే అయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.. త్వరలో చోరఘటికులను పట్టుకుంటామని ఎస్ఐ సతీష్‌కుమ